జూలై 21, 2003

## సాధారణ బ్యాంకు ఖాతాదారుని ఆర్‌టిజిఎస్ కు అంతిమ లబ్ధిదారునిగా చేయండి - బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు విజ్ఞప్తి

దేశంలో గల బ్యాంకులు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు, సరైన సామర్థ్యం గల సిబ్బంది వ్యవస్థతో పూర్తి సంసిద్ధతతో ఉంటేనే ఆర్‌టిజిఎస్ సదుపాయాలు అట్టడుగు స్థాయి ఖాతాదారులకు చేరగలవని రిజర్వ్ బ్యాంకు డిప్యూటి గవర్నరు శ్రీ వేపా కామేశం బ్యాంకులను ఉద్దేశించి అన్నారు. ఈ విధమైన అత్యంత ఆధునికమైన, బలమైన, క్షేమదాయకమైన, సమీకృత చెల్లింపులు మరియు పరిష్కారాల వ్యవస్థ వల్ల సాధారణ పౌరుడు తనకు నచ్చినవారికి చౌకలో చెల్లింపులు చేయడానికి వీలు కలుగుతుంది. ఏ కేంద్ర బ్యాంకుకైనా ఇలాంటి వ్యవస్థను విజయవంతంగా నెలకొల్పడం ప్రాథమిక లక్ష్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శ్రీ కామేశం వివిధ బ్యాంకుల కార్యనిర్వాహక అధికారులను ఉద్దేశించి రిజర్వ్ బ్యాంకులో జరిగిన ఒక సమావేశంలో ప్రసంగించారు. ఆర్‌టిజిఎస్ అమలులో బ్యాంకుల 'సంసిద్ధతాస్థాయి'ని ఈ సమావేశంలో సమీక్షించారు. అక్టోబరు 2003 సంవత్సరం నాటికల్లా ఆర్‌టిజిఎస్ పూర్తి స్థాయిలో తయారు కావలసి ఉంటుంది. తదనంతరం ఆర్‌టిజిఎస్ స్థాపన, సామర్థ్య పరీక్ష, ప్రస్తుత వ్యవస్థతో సమాంతరంగా అమలు జరపడం వంటివి సంవత్సరాంతానికల్లా పూర్తి కావలసి ఉంటుంది. బ్యాంకుల మధ్య పెద్ద మొత్తాలలో జరిగే

చెల్లింపులు ప్రతి వ్యవహారాన్ని విడివిడిగా స్వతంత్రంగా పరిష్కరించడానికి ఆన్‌లైన్ పద్ధతిలో అతిస్వల్ప వ్యవధిలో ఆర్‌టిజిఎస్ వ్యవస్థకు వీలు కలుగుతుంది. సెటిల్‌మెంటు రిస్కును తగ్గించి, చెల్లింపుల వ్యవస్థ సమర్థవంతంగా పని చేసేందుకు ఆర్‌టిజిఎస్ తోడ్పడుతుంది. ఆర్‌టిజిఎస్ వ్యవస్థను ప్రవేశపెట్టే ముందు, అనేక ప్రాథమిక స్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావాలి. బ్యాంకింగ్ పరిశ్రమ వారీ, సమాచార నెట్‌వర్క్ వ్యవస్థ అతిముఖ్యమైన 'వ్యవస్థాగత చెల్లింపుల విధానాన్ని' (సిస్టమికల్లీ ఇంపార్టెంట్ పేమెంట్ సిస్టమ్) అమలు చేయడానికి విశ్వసనీయమైన, ధృడమైన అత్యంత ఆధునికమైన ఆర్‌టిజిఎస్ వంటి కంప్యూటర్ ప్లాట్‌ఫారం, ఎలక్ట్రానిక్ ఆధారిత చెల్లింపుల పరిష్కార వ్యవస్థకు అవసరమైన సదుపాయాలు, బ్యాంకు శాఖల మధ్య, బ్యాంకుల మధ్య ప్రవహించే కీలక సమాచారాల్ని ప్రామాణీకరించడం, ఆర్‌టిజిఎస్ సభ్య బ్యాంకులు తమ వ్యాపార విధానాల్ని ఎప్పటికప్పుడు అవసరాలకు అనుగుణంగా పునస్సమీక్షించుకోవడం, ద్రవ్యలభ్యత నిరంతరంగా అవసరాలకు తగినంతగా కొనసాగేందుకు దాని నిర్వహణకు కావల్సిన సదుపాయాల ఏర్పాట్లు వంటివి ఆర్‌టిజిఎస్ వ్యవస్థ ఏర్పాటుకు ముందే పూర్తి కావాల్సి ఉంటుంది. ఈ మౌలిక ఏర్పాట్లు చాలావరకూ సాధించినట్లు సమావేశం అభిప్రాయపడింది.

ఈ సందర్భంలో, రెండవ లిక్విడిటీ ఎడ్జమెంటు సదుపాయం ఆవశ్యకత, ఎస్‌ఎల్‌ఆర్ సెక్యూరిటీల హామీపై రోజువారీ ద్రవ్యలభ్యత, ఖాతాదారుల మధ్య పెద్ద మొత్తాల్లో అనూహ్యంగా నిధుల బదలాయింపు వంటి సందర్భాల్లో సమర్థవంతంగా నగదును

ఎలా నిర్వహించడం వంటి అంశాలపై బ్యాంకర్ల మధ్య చర్చ జరిగింది. నూతన ఆర్‌టిజిఎస్ అమలు వల్ల బ్యాంకుల రోజువారీ లిక్విడిటీ నిర్వహణలో నూతన ఆర్థిక ఉత్పత్తులు రూపొందే అవకాశమూ లేకపోలేదని డిప్యూటీ గవర్నర్ శ్రీ వేపా కామేశం అన్నారు. ఖాతాదార్లకు ఆర్‌టిజిఎస్ సేవలందించినందుకు గానూ, వారి నుండి కొంత రుసుము వసూలు చేయవచ్చని, తద్వారా బ్యాంకులకు ఆదాయ వనరులు పెరిగే అవకాశం ఉంటుందని శ్రీ కామేశం అన్నారు.

రిజర్వు బ్యాంకులో ఆర్‌టిజిఎస్ పురోగతిని సమీక్షిస్తూ, ఇప్పటికే బ్యాంకులో ఉన్న 'కేంద్రీకృత నిధుల నిర్వహణ వ్యవస్థ' (సెంట్రలైజ్డ్ ఫండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) వల్ల దేశంలో గల భారతీయ రిజర్వు బ్యాంకు కేంద్రాల్లో గల తమ నిధుల సమాచారాన్ని బ్యాంకులకు క్షణకాలంలో ఆన్‌లైన్ విధానం ద్వారా తెలుసుకొనే వీలు కలిగింది. సెప్టెంబరు 2003 మాసాంతానికల్లా 'కేంద్రీకృత నిధి నిర్వహణ వ్యవస్థ' ద్వారా బ్యాంకుల మధ్య లేదా బ్యాంకులకు - రిజర్వు బ్యాంకు మధ్య నిధుల బదలాయింపు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ నిధుల ప్రవాహాన్ని వీలు కల్పిస్తూ, స్ట్రక్చర్డ్ ఫైనాన్సియల్ మెసేజింగ్ సిస్టం' (అంతర్జాతీయంగా పేరొందిన ఎస్‌డబ్ల్యుఎఫ్‌టి (సిఫ్ట్) విధానం తరహాలో ఇది ఉంటుంది) ను కూడా రిజర్వు బ్యాంకు అమలు పరచడం జరిగింది.

ఈ సందర్భంలో, నూతన ఆర్‌టిజిఎస్ వ్యవస్థ పట్ల సభ్య బ్యాంకులు తమ తమ సంస్థల్లోనూ, తమ ఖాతాదారుల్లోనూ,

సానుకూల దృక్పథం కలిగేలా కీలకపాత్రను ఆయా బ్యాంకుల చీఫ్ ఎక్జిక్యూటివ్‌లు పోషించవలసి ఉంటుందని డిప్యూటీ గవర్నర్ అన్నారు. ఆర్‌టిజిఎస్ వ్యవస్థల వల్ల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో ఖాతాదారునికి అందాలంటే, బ్యాంకులు తమ మౌలిక సదుపాయాల కల్పనలోనూ, తగిన మానవ వనరులను ఏర్పరుచుకోవడంలోనూ పూర్తి స్థాయి సంసిద్ధతను కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇప్పటివరకూ ఉన్న చెక్కులు ఇతర పత్రాల ఆధారిత చెల్లింపు వ్యవస్థకు భిన్నంగా, ఆర్‌టిజిఎస్ కేవలం క్రెడిట్ బదలాయింపు (క్రెడిట్ ట్రాన్స్‌ఫర్) వ్యవస్థగా పని చేస్తుందని, చెక్కు చెల్లింపు వ్యవస్థ మాదిరి డెబిట్ ట్రాన్స్‌ఫర్‌కు అవకాశం లేదని, బ్యాంకింగ్ వ్యాపార వ్యవస్థ ఖాతాదారుని ప్రయోజనాలే లక్ష్యంగా మారుతోందని, అందుకని నూతన వ్యవస్థ పట్ల ఖాతాదారుల్లో అవగాహన పెంపొందించాలని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా గల రిజర్వు బ్యాంకు కార్యాలయాలు గల 21 కేంద్రాలలోనూ భారతీయ రిజర్వు బ్యాంకు కేంద్రాలు లేని మరో 126 వాణిజ్య కేంద్రాలలో బ్యాంకు శాఖల మధ్య అనుసంధానం (కంటిన్యుటీ) కూడా ఈ సందర్భంగా చాలా ముఖ్యమైనది. ఏది ఏమైనా పట్టణ ప్రాంతాల్లోని ఖాతాదారునికే కాదు, గ్రామీణ ప్రాంతంలోని ఖాతాదారునికి కూడా అంతిమ ప్రయోజనం కలగాలన్నదే ఆర్‌టిజిఎస్ అంతిమ లక్ష్యమని శ్రీ కామేశం అన్నారు.

**అజిత్ ప్రసాద్**

మేనేజర్

పత్రికా ప్రకటన : 2003 - 2004/96